


RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**

కర్నూలు సంపుటి : 03 సంచిక : 334 శుక్రవారం 08-03-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే

**మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు**
**చంద్రబాబను నమ్మడమంటే కాటేసే పామును నమ్మడమే**
**వివాహ వ్యవస్థకే మచ్చగా దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్**
**కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడు**
**అనకాపల్లి సభలో ఏకిపారేసిన సిఎం జగన్**
**చేసిన మంచిని గుర్తుంచుకోవాలని మహిళలకు వినతి**

అనకాపల్లి,మార్చి7: చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు పేరు చెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుందన్నారు. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడంటూ పవన్ కళ్యాణ్‌పై సీఎం ధ్వజమెత్తారు. వీరద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారంటూ సీఎం జగన్ నిప్పులు చెరిగారు. 2014లో ఒక్క వాగ్దానం అయినా చంద్రబాబు అమలు చేశాడా?. మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు. పండంటి బిడ్డ పథకం పేరుతో మోసం చేశారు. కాల్‌మనీ సెక్స్ రాకెట్‌ను నడిపించిన ప్రభుత్వం చంద్రబాబుది. చంద్రబాబును నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమే. వీరిని నమ్మడం అంటే తినేసే పులిని ఇంటికి తెచ్చుకోవడమే. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారు. బీసీలకు చంద్రబాబు చేసింది సున్నా రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారు. కేజీ బంగారం, ప్రతీ ఇంటికీ బెంజ్‌కారు ఇస్తామంటారు. చంద్రబాబు, దత్త పుత్రుడు కలిసి మేనిఫెస్టో పేరుతో మోసం చేస్తారు. రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారని అంటూ సీఎం ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా పిసినికాడలో 'వైఎస్సార్ చేయూత' నాలుగో విడత నిధులను బటన్ నొక్కి సీఎం జగన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ చిక్కటి చిరునవ్వుల మధ్య నా అక్కచెలలెమ్మల ప్రేమానురాగాలు, ఆప్యాయతల మధ్య ఈరోజు ఒక మంచి కార్యక్రమం జరుపుతున్నాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందు రోజున నా అక్కచెల్లెమ్మల ఆత్మగౌరవానికి, ఆర్థిక సాధికారతకు అత్యధిక ప్రాధాన్యమి స్తూ ఈ 58 నెలల పరిపాలనలో ప్రతి అడుగూ నా అక్కచెలలెమ్మలకు తోడుగా ఉంటూ ఈరోజు ఆ అడుగుల్లో భాగంగా వైయస్సార్ చేయూత కార్యక్రమాన్ని



మీ అందరిక సమక్షంలో అనకాపల్లి నుంచి శ్రీకారం చుడుతున్నాం. భారతదేశ చరిత్రలోనే, ఉన్న 28 రాష్ట్రాల్లో అక్కచెల్లెమ్మల సాధికారత పట్ల ఇంతటి చిత్తశుద్ది చూపించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదు. ఒక్క మీ బిడ్డ ప్రభుత్వం అని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు.మహిళా పక్షపాత ప్రభుత్వంగా, ఆ పదానికి అర్థం చెబుతూ ఈ 58 నెలల పాలన తర్వాత వైయస్సార్ చేయూత కార్యక్రమం 4వ విడత నిధుల్ని 45-60 సంవత్సరాల మధ్య వయసున్న నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచెల్లెమ్మలకు అందించే ఈ కార్యక్రమానికి మరో 14 రోజులపాటు ఒక పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధులందరూ పాలు పంచుకుంటూ మంచి చేసే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందిఈ కార్యక్రమంలో జరిగిన మంచి, వారి జీవితాలు ఎలా బాగుపడ్డాయి అన్న కథలు ప్రతి సచివాలయంలో, ప్రతి మండలంలో ప్రతి ఒక్కరూ చర్చించుకొనేలా, స్ఫూర్తిదాయకమయ్యేలా పండుగ వాతావరణంలో ప్రతి ఒక్కరు మైకు పట్టుకుని మాట్లాడాలని కోరుతున్నానని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా కనీసం ఆలోచన చేయడానికి కూడా ధైర్యం చేయలేదు. నా అక్కచెల్లెమ్మల చేతుల్లో ఏ డబ్బు పెట్టినా కూడా ఆ కుటుంబాలన్నీ బాగుపడతాయని మనస్ఫూర్తిగా వారి గురించి ఆలోచన చేసి,క్రమం తప్పకుండా ప్రతి ఏటా రూ.18750 చేతిలో పెడుతూ, నాలుగేళ్లలో ఏకంగా 75000 ఆర్థిక సాయం చేస్తానని మాట ఇచ్చాను.ఇదే జిల్లా మాడుగుల నియోజకవర్గం, కె.కోటపాడులో ఇదే చేయూత అనే



కార్యక్రమం గురించి చెప్పా. ఈరోజు చెప్పిన ఆ మాటను నెరవేర్చుకుంటూ మొత్తం నాలుగో విడత కూడా 75 వేలుగా ఇచ్చే కార్యక్రమానికి ఇదే అనకాపల్లి జిల్లాలోనే చేస్తున్నామని చెప్పడానికి సంతోషపడుతున్నానని జగన్ అన్నారు.ఒక్క వైయస్సార్ చేయూత ద్వారా ఏకంగా 75000 పెట్టినట్లయింది. వైఎస్సార్ చేయూత అనే ఒక్క పథకం ద్వారా ఈ 58 నెలల కాలంలోనే 33,14,916 మంది నా అక్కచెలలెమ్మలకు మొత్తంగా రూ.19,189 కోట్లు నేరుగా ఖాతాల్లోకి పంపించినట్లయింది.

# నా నెక్ట్స్ మిషన్ 'వెడ్డింగ్ ఇన్ ఇండియా': శ్రీనగర్‌లో ప్రధాని మోదీ ప్రకటన

శ్రీనగర్: ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత.. శ్రీనగర్‌లో ఇవాళ తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. బక్షి స్టేడియం వేదికగా 'వికసిత్ భారత్ వికసిత్ జమ్మూకశ్మీర్' కార్యక్రమంలో రూ.6,400 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,



ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం బీజేపీ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు.అద్భుతమైన శ్రీనర్ ప్రజల తాను ఒకడిగా ఉన్నందుకు సంతోషంగా ఉందని, వారి మనసులు గెలుచుకునేందుకు తాను శ్రీనగర్ వచ్చినట్లు తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్‌కు పర్యాటకుల తాకిడి పెరిగిందని తెలిపారు. 2023లో కశ్మీర్‌లో 2 కోట్ల మంది పర్యటించారని పేర్కొన్నారు. తన నెక్ట్స్ మిషన్ 'వెడ్డింగ్ ఇన్ ఇండియా' అని.. వెడ్డింగ్ డెస్టినేషన్ హబ్‌గా జమ్మూకశ్మీర్‌ను తయారు చేయబోతున్నామన్నారు.ప్రపంచ నలుమూలల నుంచి సెలబ్రిటీలు జమ్మూకశ్మీర్‌కు తరలివస్తున్నారన్నారు ప్రధాని మోదీ. జమ్మూకశ్మీర్ విజయగాథ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని చెప్పారు. కశ్మీర్ సరస్సుల్లో ఎక్కడ చూసిన కమలం పూలు కన్పిస్తాయని..50 ఏళ్ల క్రితం ఏర్పడిన జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ లోగో కూడా కమలమేనని తెలిపారు. బీజేపీ సింబల్ కూడా కమలమేనని అన్నారు.ఆర్టికల్ 370పై కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించాయని మండిపడ్డారు మోదీ. ఆర్టికల్ 370తో జమ్మూక్మర్ ఏం లాంభం జరిగిందని ప్రశ్నించారు. కేవలం రాజకీయ కుటుంబాలే 370తో లబ్ది పొందాయని విమర్శించారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్ యువత కొత్త అవకాశాలు అందుకుంటున్నారని, అందరికీ సమాన అవకాశాలు, హక్కులు లభిస్తున్నాయని తెలిపారు.

# ఎన్నికల వేళ జగన్ సర్కార్ కీలక నిర్ణయం

**విద్యా,వైద్య శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్**
**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

అమరావతి,మార్చి7 : ఎన్నికల వేళ జగన్ సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అమలు చేయని వాటిపై దృష్టి పెట్టింది. అప్పట్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం శుభవార్త అందించింది. విద్య, వైద్యశాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులను కూడా జారీ చేసింది. ఈ నిర్ణయంతో 2014 కంటే ముందు నుంచి వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు పర్మినెంట్ కానున్నారు. 2014 కంటే ముందు నుంచి ఈ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు దాదాపు 2146 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరందరినీ రెగ్యూలరైజ్ చేశారు. దీనికి సంబంధించి వైద్యశాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు ఇవాళ జీవో జారీ చేశారు.మొత్తం 2146 కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో 2025 మంది పని చేస్తుండగా.. డీఎంఈ పరిధిలో 66 మంది సేవలు అందిస్తున్నారు. ఇక కుటుంబ సంక్షేమ డిపార్ట్‌మెంట్‌లో 55, ఆయుష్, యునాని విభాగంలో 4 కాంట్రాక్ట్ ఉద్యోగుల పనిచేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వీరి ఉద్యోగాలు పర్మినెంట్ అయ్యాయి. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరిస్తామంటూ జగన్ హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చాలని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. కానీ ఇప్పుడు ఎన్నికల వేళ వారికి ఇచ్చిన హామీని జగన్ నెరవేర్చారు. జగన్ ప్రభుత్వం నిర్ణయం పట్ల కాంట్రాక్ట్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమకు ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు సంతోషంగా ఉందని చెబుతున్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆఫీసుల్లో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా గవర్నమెంట్ ఆఫీసుల్లో దాదాపు 10,117 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీళ్లు కూడా తమను రెగ్యూలరేజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలుత కొత్త రాష్ట్రం ఏర్పడిన 2014 జూన్ 2 నాటికి ఐదు సంవత్సరాలు విధుల్లో ఉన్నవారిని రెగ్యూలరైజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆ నిబంధనను ఎత్తివేయాలని, తమను కూడా క్రమబద్దీకరించాలంటూ మిగతా ఉద్యోగులు జగన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం పన:పరిశీలన చేపట్టింది. వీలైనంత మంది ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలనే ఉద్దేశంతో ఐదేళ్ల నిబంధన ఎత్తివేయాలని కేబినెట్‌లో తీర్మానం చేశారు. 2014 జూన్ కంటే ముందు నుంచి డ్యూటీలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమబద్దీకరించాలని నిర్ణయించారు. ఎన్నికల నేపథ్యంలో సంక్షేమ పథకాల అమలుపై జగన్ స్పీడ్ పెంచారు. ఎన్నికల షెడ్యూల్ నాలుగైదు రోజుల్లో రానుందని తెలుస్తోంది. ఈసీ షెడ్యూల్ విడుదల చేసిన మరుక్షణం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఎలాంటి సంక్షేమ పథకాల నిధులు అకౌంట్లలో జమ చేయడానికి వీలు కాదు. దీంతో గత కొద్ది రోజులుగా వివిధ సంక్షేమ పథకాల నిధులను లబ్దిదారుల అకౌంట్లలో జగన్ జమ చేస్తున్నారు. అందులో భాగంగా వైఎస్సార్ చేయూత నిధులను మహిళల అకౌంట్లలో జమ చేశారు. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో కంప్యూటర్ బటన్ నొక్కి డబ్బులను రిలీజ్ చేశారు.

# సలహాలు ఇచ్చిన వారే వారి సంకన చేరారు

**ఎలా చేయాలో నాకు తెలియదని వారి ఉద్దేశ్యమా**
**ముద్రగడ,హరిరామ జోగ్యలపై పవన్ పరోక్ష విమర్శలు**

మంగళగిరి,మార్చి7: సమావేశంలో తనకు సలహాలు ఇచ్చే ప్రయత్నం చేసి వైసీపీలోకి వెళ్లిన కాపు నేతలపై జనసేనాని పవన్ కళ్యాణ్ సెటైర్లు వేశారు. అలా చేయాలి.. ఇలా చేయాలని లేఖాలు రాసిన వాళ్లు.. సలహాలు ఇచ్చిన వాళ్లు వైసీపీలో చేరిపోయారన్నారు. తనకు సీట్లు ఇవ్వడం.. తీసుకోవడం తెలియదా అని ప్రశ్నించారు. కాపు రిజర్వేషన్ల కోసం మాట్లాడే వాళ్లు పద్దతిగా మాట్లాడాలని సూచించారు. పవన్ కళ్యాణ్‌కు అదే పనిగా లేఖలు రాసిన హరిరామ జోగయ్య కుమారుడు వైసీపీలో చేరారు. ముద్రగ కుటుంబం కూడా వైసీపీలో చేరాలని నిర్ణయించుకుంది. ఇదే సమయంలో పార్టీలకు చెందిన నేతలే కాకుండా కుల సంఘాలకు చెందిన నేతలు సైతం ఆయా పార్టీల అధినేతలపై విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన కామెంట్స్ చేశారు. కాపు నేతలు ముద్రగడ పద్మనాభం, హరిరామ జోగయ్య లను ఉద్దేశించి పరోక్షంగా సెటైర్లు వేశారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. ముద్రగడ, హరిరామ జోగయ్యలు టార్గెగా సంచలన కామెంట్స్ చేశారు. 'మొన్నటిదాకా నాకు అలా చేయ్, ఇలా చేయ్ అని చాలా మంది సలహాలు ఇచ్చారు. నాకు సీట్లు తీసుకోవడం, ఇవ్వడం తెలియదా? నాకు సలహాలు ఇచ్చిన వాళ్లు ఇప్పుడు వైసీపీలోకి వెళ్తున్నారు. కాపు రిజర్వేషన్ల గురించి మాట్లాడితే పద్ధతిగా మాట్లాడండి.' అంటూ పవన్ కల్యాణ్ సెటైర్లు వేశారు. ముద్రగడ పద్మనాభం, హరిరామ జోగయ్య వెంట కాపులు ఎవ్వరు లేరని కాపునాడు అధ్యక్షులు పురంశెట్టి మంగరావు అన్నారు. వారి వెంట కాపులాంత ఉన్నారు అనుకోవడం చాలా తప్పు అని అన్నారు. ముద్రగడ పద్మనాభం వెనక కాపులు ఎవరు లేరని, ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పార్టీలో చేరుతున్నారని పురంశెట్టి మంగరావు ఆరోపించారు. ముద్రగడ వెంట కాపులంతా వెళ్లి కేసులు పెట్టించుకున్నారని ఆరోపించారు.

# ప్రజల వద్దకు పాలనలో వలంటీర్ల కృషి

**సమస్యల పరిష్కారం చూపే విధంగా వ్యవస్థ**
**మంత్రి ఆరకె రోజా ప్రశంసలు**

చిత్తూరు,మార్చి7 : ప్రజల వద్దకే పాలన వాలంటరీ వ్యవస్థ ద్వారా సాధ్యమైందని మంత్రి రోజా అన్నారు. సమస్యలు తెలుసు కుని వాటిని పరిష్కారం చూపించే విధంగా వాలంటరీ వ్యవస్థ పనిచేస్తు oదని ప్రశంసించారు. రోజుల తరబడి పెన్షన్ కోసం ఎదురుచూసే



రోజులు పోయాయని.. ప్రతినెల ఒకటో తేదిన ఉదయానికే వాలం టీర్లు పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. పూత్తురు రూరల్ పరమేశ్వర మంగళం, తిరుమల కుప్పంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా, సచివాలయం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను మంత్రి రోజా గురువారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఎన్నో బటన్లు నొక్కాడని.. 2024లో మీరు(ప్రజలు) తమ కోసం రెండు బటన్లు నొక్కాలని తెలిపారు. మొదటి బటన్ ఎమ్మెల్యేకు, రెండవది ఎంపీ నొక్కి వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. ప సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మండల స్థాయికే వెళ్లే పని లేకుండా ఇంటి వద్దే వాలంటీర్ల ద్వారా సమస్యకు పరిష్కారం అందుతోందని మంత్రి రోజా అన్నారు. ఇంటి వద్దే అర్హులను గుర్తించి స్వయంగా లబ్దిదారుల అకౌంట్లోకి రుణాన్ని పొందడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రకృతి విపత్తు వల్ల రైతులకు నష్టం జరిగితే రైతు భరోసా కేంద్రాల ద్వారా గుర్తించి రైతులకు సాయం అందుతోందని తెలిపారు. ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా రోగాన్ని గుర్తించి మెరుగైన వైద్యం కోసం సిఫార్సు మేరకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యం అందిస్తున్నామని రోజా తెలిపారు. సీఎం జగన్ గొప్ప గొప్ప వ్యవస్థలను నెలకొల్పాడని, ఇలాంటి సౌకర్యవంతమైన పరిపాలన ఎవరైనా అందించారా అనేది ప్రజలు ఆలోచించాలని సూచించారు. నాడు నేడు కింద పాఠశాలలను మెరుగుపరిచి కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్యను తీసుకు రావడం వల్ల పిల్లలు చదువులు చక్కబడ్డాయని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వ పాఠశాలల పిల్లలు స్టేట్ ర్యాంకుల స్థాయికి ఎదిగారని అన్నారు.

# సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

**చైనాకు గట్టి హెచ్చరిక చేసిన రాజ్‌నాథ్ సింగ్**

న్యూఢిల్లీ,మార్చి7: భారత్- చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో చైనాకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి.. ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'డిఫెన్స్ సమ్మిట్'లో గురువారం రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటు చేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు.తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు. కానీ, ఎవరైనా తమపై కన్నెత్తి చూస్తే, తప్పించుకునే పరిస్థితి లేదన్నారు. భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తే తగిన సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉన్నామని చెప్పారు. 2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రక్షణ రంగానికి తాము ప్రాధాన్యత పెంచామని కేంద్రమంత్రి తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను ప్రోత్సహించామని, స్వదేశీ ఉత్పత్తితోపాటు రక్షణ పరికారల ఎగుమతి, సైనిక ఆధునికీకరణపై దృష్టి సారించామని చెప్పారు.దీని వల్ల భారతదేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైందని పేర్కొన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 08-03-2024

## ఎన్నికల నిర్వహణ కత్తిమీద సామే

దేశంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ ప్రకటించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని సీఈసీ ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూలు ఎప్పుడు వెలువడుతుందోనని అన్ని పార్టీలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. సెకండ్ వీక్‌లో ఎప్పుడైనా రిలీజ్ కావచ్చనే అంచనాతో ఉన్నాయి.ఈ నేపథ్యంలో మార్చి 13న షెడ్యూల్ ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించి మే నెల చివరి వారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది.ప్రధాని నరేంద్రమోదీ ప్రస్తుతం రాష్ట్రాల పర్యటనలో ఉన్నారు. పది రోజుల్లో 12 రాష్ట్రాల్లో పర్యటన షెడ్యూల్ ఖారారైంది. 29కిపైగా సభల్లో ప్రసంగించనున్నారు. ఈనెల 13న పర్యటన ముగుస్తుంది. అదే రోజు ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశ ఉంది.పార్లమెంటు ఎన్నికలతోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నిలకకు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఇక షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి. మోదీ రాష్ట్రాల పర్యటన కోసమే ఈసీ షెడ్యూల్ ప్రకటించడం లేదని తెలుస్తోంది. 2019లో మార్చి 10న షెడ్యూల్ ప్రకటించిన ఈసీ ఏప్రిల్ 11 నుంచి 19 మధ్య ఏడు దశల్లో ఎన్నికలు నిర్వహించింది. మే 23న ఫలితాలు ప్రకటించింది. ఈసారి కూడా దాదాపుగా అదే షెడ్యూల్ ఉండే అవకాశం ఉంది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ ఇచ్చి మే చివరి వారంలో ఫలితాలు ప్రకటిస్తుందని తెలుస్తోంది 6 నుంచి 8 దశల్లో ఎన్నికలు జరుగుతాయని సమాచారం.ఇక తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. నీ ఈ నెల 11న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, ఇద్దరు కమిషనర్లు, పలువురు అధికారులు అన్ని రాష్ట్రాల్లోని సీఈఓలు, సెంట్రల్ ఎలక్షన్ అబ్జర్వర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కొన్ని సూచనలు, ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో అప్పటివరకూ షెడ్యూలు విడుదల చేసే అవకాశం లేకుండా పోయింది. దీనికి తోడు ఈ నెల 13న ప్రధాని మోడీ జమ్ము కశ్మీర్ పర్యటన ఉన్నందున అది ముగిసిన తర్వాతనే షెడ్యూలు విడుదలయ్యే అవకాశమున్నది. లోక్‌సభ ఎన్నికలతో పాటే జమ్ము కశ్మీర్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తున్నది.అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం సెంట్రల్ ఎలక్షన్ అబ్జర్వర్లను ఖరారు చేసింది. ఆయా రాష్ట్రాల్లోని సీఈఓ (చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్) ఆఫీసుల్లో పనిచేస్తున్న సీఈఓ, అదనపు సీఈఓలు, డిప్యూటీ సీఈఓలు, ఎలక్షన్ కమిషన్ తరఫున పనిచేస్తున్నవారికి 'బ్రీఫింగ్ మీటింగ్' నిర్వహించేందుకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. ఈ నెల 11న ఉదయం 9.00 గంటల నుంచే ఇది జరుగుతుందంటూ ఆయా రాష్ట్రాల తరపున హాజరుకావాల్సిన అధికారుల (ఐఏఎస్, ఐపీఎస్) జాబితాను పంపింది. ఆ ప్రకారం తెలంగాణ నుంచి 2012-15 మధ్య బ్యాచ్‌లకు చెందిన 13 మంది ఐఏఎస్ అధికారులు హాజరు కావాల్సిందిగా సర్క్యులర్ పంపింది. దీనికి తోడు పలువురు ఐపీఎస్ అధికారుల లిస్టును కూడా పంపింది. వీరంతా ఫిజికల్‌గా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే మీటింగ్‌కు హాజరుకానున్నారు.సీఈఓ, అదనపు సీఈఓ, డిప్యూటీ సీఈఓ లాంటి సీనియర్ బ్యూరోక్రాట్లు వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. సాయంత్రం వరకూ ఇది కొనసాగనున్నందున ఈసీ నుంచి సూచనలు ఇవ్వడంతో పాటు ఆయా రాష్ట్రాల్లోని కొన్ని ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా అదనపు జాగ్రత్తలపైనా స్పష్టత రానున్నది. ప్రధాని జమ్ము కశ్మీర్ టూర్ ముగిసిన తర్వాత మాత్రమే షెడ్యూలు విడుదల చేయడానికి అవకాశం ఉన్నట్లు ఈసీ వర్గాల సమాచారం.మార్చి 13వ తేదీ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఆ లోపు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పనులు పూర్తి కావాలని స్పష్టం చేశాను. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 97 కోట్ల మంది ఓటర్లు ఓటు వేస్తారు. లోక్ సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. లోక్ సభ ఎన్నికలతో అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది అని' జమ్ము కశ్మీర్ ఎన్నికల అధికారి పీకే పోల్ వెల్లడించారు.త్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ సహా 18కు పైగా రాష్ట్రాల్లో పర్యటించిన కమిషన్ విద్వేషపూరిత ప్రసంగాలు, ఉచితాలు, ఎన్నికల ఖర్చులకు వ్యతిరేకంగా అధికారులను హెచ్చరించారు. అత్యధిక లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రమైన యూపీని సందర్శించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్.. ఏదైనా అక్రమాలు జరిగితే, జిల్లా మేజిస్ట్రేట్, సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ లేదా పోలీసు సూపరింటెండెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇంతకు ముందు కూడా కమిషన్ సందర్శించిన రాష్ట్రాల పరిపాలనా, పోలీసు అధికారులతో జరిగిన సమావేశంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన వైఖరి అవలంబించాలని కోరింది,గత లోక్‌సభ ఎన్నికల్లో ఉల్లంఘనల రికార్డు ఆధారంగా జిల్లా మేజిస్ట్రేట్లు, సీనియర్ పోలీసు అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రవర్తనా నియమావళిని స్పష్టంగా ఉల్లంఘించిన వివిధ రాష్ట్రాల్లోని జిల్లాలను కమిషన్ గుర్తించింది. అయితే ఈ వ్యవహారం కమిషన్‌కు చేరడంతోనే చర్యలు తీసుకున్నారు. అందువల్ల నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడంలో నిమిషం కూడా జాప్యం జరగదని అధికారులతో జరిగిన సమావేశంలో కమిషన్ స్పష్టం చేసింది. అయితే ప్రధాన కేసుల్లో ముందుగా కమిషన్‌కు సమాచారం అందించి, ఆ తర్వాతే అధికారులపై ఎవరూ ఒత్తిడి తీసుకురాకుండా చర్యలు తీసుకుంటారు.

# కడప టీడీపీ అభ్యర్థిగా వివేకా భార్య

కడప, మార్చి 7 కడప జిల్లాలో పొలిటికల్ సీన్ మారుతోంది. ప్రధానంగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విపరీతంగా ప్రభావం చూపనుంది. వివేక హత్యపై ఆయన కుమార్తె సునీత న్యాయపోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ హత్య కేసు విచారణలో ఎడతెగని జాప్యం జరుగుతోంది. సునీత ఆశించిన స్థాయిలో న్యాయం దక్కలేదు. దీంతో ఆమె ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టారు. ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి ఈ కేసు వెనకాల ఉన్న కథను వివరించే ప్రయత్నం చేశారు. జగన్ సర్కార్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ కు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. దీంతో ఆ కుటుంబం నుంచి ఒకరు ప్రత్యక్ష ఎన్నికల్లో కడప నుంచి పోటీ చేస్తారని ప్రచారం ఊపందుకుంది. అందుకు తగ్గట్టుగానే పరిస్థితులు నెలకొన్నాయి. వివేక భార్య సౌభాగ్యవతమ్మకు ఎంపీ సీటు ఇచ్చేందుకు రాజకీయ పార్టీలు సీరియస్ గా ఆలోచిస్తున్నట్లు సమాచారం.గత ఎన్నికలకు ముందు వైయస్ వివేకానంద రెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. రాజకీయ ప్రత్యర్థులు చేసిన పనేనంటున్నాడు ప్రచారం చేయడంతో వైసీపీకి కలిసి వచ్చింది. విపరీతమైన సానుభూతి పనిచేసింది. నాటి చంద్రబాబు సర్కార్ ఇబ్బందులను ఎదుర్కొంది. సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత సిబిఐ విచారణ అవసరం లేదని జగన్ తేల్చి చెప్పారు. అప్పుడే అనుమానాలు ప్రారంభమయ్యాయి. వివేక కుమార్తె సునీత ఎంటర్ అయ్యారు. న్యాయ పోరాటం చేయడం ప్రారంభించారు. సిబిఐ విచారణ సైతం ప్రారంభమైంది. కానీ అసలు నిందితులను అరెస్టు చేయడంలో జాప్యం జరిగింది. తెర వెనుక సూత్రధారులు ఉన్నారని అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే దాదాపు ఐదేళ్లవుతున్న ఈ కేసు కొలిక్కి తేవడంలో సిబిఐ దారుణంగా విఫలమైంది. దీని వెనుక జగన్ హస్తం ఉన్నట్లు సునీత అనుమానించారు. అందుకే జగన్తో ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని భావిస్తున్నారు.అయితే వివేకానంద రెడ్డి కుటుంబం షర్మిల ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీలో చేరుతుందని ప్రచారం సాగింది. అయితే ఇప్పుడు వివేక భార్య సౌభాగ్యవతమ్మను కడప ఎంపీ సీటుకు పరిగణలోకి తీసుకోవాలని కడప జిల్లా నేతలు టిడిపి హై కమాండ్ కు కోరినట్లు సమాచారం. సునీత న్యాయ పోరాటం చేయడం వెనుక చంద్రబాబు హస్తము ఉన్నట్లు ప్రచారం సాగింది. ప్రస్తుతం సునీత ప్రజాక్షేత్రంలో పోరాటం చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో.. ఆ కుటుంబం ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తుందని బలమైన ప్రచారం జరుగుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరి పోటీ చేస్తే ఓట్లు దక్కుతాయో లేదో అన్న అనుమానాలు ఉన్నాయి. అదే టిడిపిలో చేరి పోటీ చేస్తే.. మంచి ఫలితం వస్తుందని ఒక అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కుటుంబ వ్యవహారంలో తలదూర్చకూడదని టిడిపి భావించినట్లు తెలుస్తోంది. అటు సునీత కుటుంబం నుంచి కూడా దీనిపై స్పందన రావాల్సి ఉంది. మొత్తానికైతే టిడిపి నేతలకు ఎటువంటి సమాచారం లేకుండా ఈ ప్రతిపాదన పెట్టే అవకాశం లేదు. వివేక కుటుంబం నుంచి సంకేతాలు వచ్చిన తర్వాతే టిడిపి నేతలు పావులు కదిపినట్లు సమాచారం. దీనిపై త్వరలో క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# అనకాపల్లి విజేతలు ఎవరో

విశాఖపట్టణం, మార్చి 7 ఉమ్మడి విశాఖ జిల్లాలోని మరో నియోజకవర్గం అనకాపల్లి. జిల్లాల విభజన తర్వాత అనకాపల్లి కేంద్రంగా ఒక జిల్లాను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అనకాపల్లి నియోజకవర్గం అనకాపల్లి జిల్లాలో ఉంది. ఈ నియోజకవర్గానికి తొలిసారిగా 1952లో ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు 15 సార్లు ఈ నియోజకవర్గంలో ఎన్నికలు జరిగాయి. ఆరుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం సాధించగా, ఇదే నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు దాడి వీరభద్రరావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 2,45,955 మంది ఓటర్లు ఉన్నారు. వీరులో పురుషులు 1,19146 మంది ఓటర్లు కాగా, మహిళా ఓటర్లు 1,26,793 మంది ఉన్నారు. 1952లో ఎక్కడ జరిగిన తొలి ఎన్నికల్లో సిపిఐ నుంచి పోటీ చేసిన కే గోవిందరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కేఎల్పి నుంచి పోటీ చేసిన వి వెంకటరమణపై 6622 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1955లో జరిగిన ఎన్నికల్లో కేఎల్పి నుంచి పోటీ చేసిన బి అప్పారావు ఎక్కడ విజయం సాధించారు తన సమీప ప్రత్యర్థి సిపిఐ నుంచి పోటీ చేసిన కే గోవిందరావుపై 679 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1962లో జరిగిన ఎన్నికల్లో కే గోవిందరావు సిపిఐ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన బిఏ నాయుడుపై 11773 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో సిపిఐ నుంచి పోటీ చేసిన కే గోవిందరావు మరోసారి ఎక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన బీజే నాయుడుపై 8290 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన పీవీ రమణ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి సిపిఐ నుంచి పోటీ చేసిన కే గోవిందరావు పై 6893 ఓట్ల తేడాతో విజయాన్ని సాధించారు. 1978లో జరిగిన ఎన్నికల్లో సిపిఐ నుంచి పోటీ చేసిన కే గోవిందరావు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి జనతా పార్టీ నుంచి పోటీ చేసిన పీవీ చలపతిరావుపై 8437 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన రాజా కన్నబాబు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన తన సమీప ప్రత్యర్థి ఎం.లక్ష్మి నారాయణపై 25,384 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు.1985లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన దాడి వీరభద్రరావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన తన సమీప ప్రత్యర్థి ఎస్ సత్యనారాయణపై 29,541 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన దాడి వీరభద్రరావు రెండోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన దిలీప్ కుమార్ పై 2258 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 1994లో జరిగిన ఎన్నికల్లో దాడి వీరభద్రరావు మూడోసారి వరుసగా విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్ గా పోటీ చేసిన దిలీప్ కుమార్ పై 1655 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి మరోసారి పోటీ చేసిన దాడి వీరభద్రరావు వరుసగా నాలుగోసారి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన తన సమీప ప్రత్యర్థి కొణతాల రామకృష్ణపై 3711 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు.2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కొణతాల రామకృష్ణ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి టిడిపి నుంచి పోటీ చేసిన దాడి వీరభద్రరావుపై 17,033 ఓట్ల తేడాతో విజయాన్ని దక్కించుకున్నారు. 2009లో జరిగిన ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేసిన గంటా శ్రీనివాసరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కొణతాల రామకృష్ణపై 10,866 ఓట్ల తేడాతో విజయాన్ని సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన పీజీ సత్యనారాయణ ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైసీపీ నుంచి బరిలోకి దిగిన కొణతాల రఘునాథ్ పై 22,341 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన గుడివాడ అమర్నాథ్ ఇక్కడ విజయం సాధించారు. టిడిపి నుంచి పోటీ చేసిన పీలా గోవిందపై 8,169 ఓట్ల తేడాతో విజయం సాధించారు.ఈ ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఎంతోమంది రాష్ట్రంలో ఏర్పడిన మంత్రివర్గంలో మంత్రులుగా పని చేశారు. గతంలో దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, గంటా శ్రీనివాసరావు మంత్రులుగా పని చేయగా, గడిచిన ఎన్నికల్లో ఎక్కడి నుంచి విజయం సాధించిన గుడివాడ అమర్నాథ్ కూడా మంత్రివర్గంలో కొనసాగుతున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ బరిలోకి దిగుతున్నారు. అధికార వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మంత్రి అమర్నాథ్ ను తప్పించి మన్నాల భరత్ కుమార్ అనే కొత్త వ్యక్తిని వైసీపీ బరిలోకి దించుతోంది. ఈ ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారన్న ఆసక్తి నెలకొంది.

# బీసీలకు ఎవరు ఏం చేశారు

విజయవాడ, మార్చి 7 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల మరో పది రోజుల్లో రాబోతోంది. ఈమేరకు ఎన్నికల సంఘం ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. అధికార వైసీసీ, ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థుల ఎంపిక కూడా దాదాపు పూర్తి చేశాయి. టీడీపీ జనసేన కూటమిగా ఎన్నికలకు వెళ్తుండగా, వైసీపీ ఎంటరిగానే పోటీ చేస్తామంటోంది. ఈ క్రమంలో వైసీపీ మేనిఫెస్టో సిద్ధం చేస్తోంది. మరోవైపు టీడీపీ?జనసేన కూటమి కూడా ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటనకు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో మార్చి 5న ఉమ్మడి బీసీ డిక్లరేషన్ ప్రకటించాయి. తాము అధికారంలోకి వస్తే బీసీలకు ఏం చేస్తామో ఇందులో పేర్కొన్నాయి. ఇంత వరకు బాగానే ఉన్నా బీసీలకు వైసీపీ ఏం చేయలేదని విమర్శించాయి. విభజిత ఏపీకి టీడీపీ ఐదేళ్లు అధికారంలో ఉంది. ప్రస్తుతం వైసీపీ ఐదేళ్లు పాలించింది. మరి ఎవరు ఏం చేశారన్న చర్చ ఇప్పుడు ఏపీలో జరుగుతోంది.చంద్రబాబుది ఉంటే ఓడమల్లయ్య.. లేకుంటే బోడ మల్లయ్య సిద్ధాంతం. ఎన్నికలు రాగానే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు గుర్తొస్తారు. పదవులు, పోస్టింగులు అంటూ హామీలు ఇస్తాడు. కానీ గెలిచాక తమ కులాలవాళ్లకు, తమకు అండగా నిలిచిన వాళ్లకే ఇచ్చుకుంటాడు. ఇందుకు తాజా ఉదాహరణ టీడీపీ ప్రకటించిన టిక్కెట్లే.

టీడీపీ ఏం చేసింది..

బీజీలు జడ్జీలుగా పనికిరారని కేంద్రానికి లేఖ రాసింది చంద్రబాబు నాయుడు.

నాయీబ్రాహ్మణుల తోకలు కత్తిరిస్తా, మత్స్యకారుల తోలు తీస్తా అని కసురుకున్నది ఆ బాబే.

ఏపీ సీఎం జగన్ స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 34 శాతం పదవులు కేటాయిస్తూ 2019 డిసెంబర్‌లో జీవో తెచ్చారు. చట్టబద్ధమైన వాటా ఇచ్చారు. అయితే బాబు దీనిని వ్యతిరేకిసన్తూ సుప్రీం కోర్టుల్లో టీడీపీ నేత బిర్రుప్రతాపరెడ్డితో కేసు వేయించారు.

వాస్తవానికి 2019, మార్చిలో చంద్రబాబు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం అమలు తీరును పర్యవేక్షించే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ప్రతాపరెడ్డిని నియమించింది. ఈ కేసు దెబ్బతో జగన్ సర్కార్ ఇచ్చిన జీవో సుప్రీంకోర్టు నిలిపివేసింది. రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేసింది.

జగన్ ఏం చేశారు..

మరి జగన్ సీఎంగా ఐదేళ్లలో బీసీలకు ఏం చేశాడో చూదాం.

బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు.. బీసీలంటే దేశానికి బ్యాక్ బోన్ అని ప్రకటించారు.

డీబీటీ (నగదు బదిలీ) ద్వారా రూ.1.15 లక్షల కోట్లు బీసీలకు బ్యాంకు ఖాతాల్లో వేశారు.

నగదేతర బదిలీ ద్వారా రూ.50,321,88 కోట్ల మేర లబ్ధి చేకూర్చారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.1.65 లక్షల కోట్ల మేర ప్రయోజనం చేకూర్చారు.

బీసీలకు కీలక పదవులు..

ఇక జగన ప్రభుత్వం బీసీలకు కీలక పదువులు కూడా ఇచ్చింది. క్యాబినెట్‌లో 11 మంది బీసీలు ఉండగా, చంద్రబాబు కేవలం 8 మందికి పదవులు ఇచ్చారు.

జగన్ నలుగురు బీసీలను రాజ్యసభకు పంపించారు. చంద్రబాబు 5 గురిని పంపించారు. ప్రస్తుతం ఒక్కరూ లేరు.

జగన్ ప్రభుత్వంలో స్పీకర్ తమ్మినేని సీతారాం(బీసీ) చంద్రబాబు ప్రభుత్వంలో స్పీకర్ కోడెల శివప్రసాద్(చౌదరి)

ఎమ్మెల్యే టికెట్లు పరిశీలిస్తే..

వైసీసీ బీసీలకు 30 ఎమ్మెల్యే టికెట్లు, 19 ఎమ్మెల్సీ పదవులు ఇచ్చింది. కార్పొరేషన్లు ?56, మేయర్ పదవులు ?9, మున్సిపల్ చైర్మన్లు 98, జెడ్పీ చైర్మన్లు 9, జెడ్పీటీసీలు 215 ఇచ్చింది. ఇవి కాకుండా టీడీపీ నుంచి గత ఎన్డీఏ హయాంలో వచ్చిన ఇద్దరు కేంద్ర మంత్రులు అశోక్ గజపతిరాజు, సుజనాచౌదరి బీసీలు కాదు.

### చిరుత పులి భయం.. కొండ మొత్తానికి నిప్పుపెట్టిన గ్రామస్థులు

ఎమ్మిగనూరు,కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామ ప్రజలు దుస్సాహసానికి పూనుకున్నారు. చిరుతపులి భయంతో ఏకంగా కొండకే నిప్పుపెట్టారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తోంది. మేకలు, పశువుల మందపై దాడి చేస్తున్న ఘటనలు జరుగుతూ ఉన్నాయి. అయితే చిరుతను బంధించేందుకు ఫారెస్ట్ అధికారులు బోన్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే మూడువారాల క్రితం ఓ చిరుతను బంధించారు. అయితే ఇంకో చిరుత తిరుగుతోందనే భయంతో బుధవారం రాత్రి గుడికల్ గ్రామవాసులు కొండకు నిప్పుపెట్టారు.

# విజయసాయిరెడ్డి సెట్ చేస్తారా

నెల్లూరు, మార్చి 7 నెల్లూరు లోక్ సభ నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జ్ గా నియమితులైన విజయసాయిరెడ్డి వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. విజయసాయిరెడ్డి ఎంట్రీతో నెల్లూరు రాజకీయం మరింత వేడెక్కింది. ఆయన వ్యూహాలతో వైసీపీ నాయకులు ముందడుగు వేయడానికి రెడీ అయ్యారు. 2019లో నెల్లూరు జిల్లాను వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఉమ్మడి జిల్లాలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్ సభ స్థానాల్లోనూ వైసీపీ విజయం సాధించింది. అయితే ఆ తర్వాతే పరిస్థితి తారుమారైంది. ఐదేళ్లు గడిచేలోగా ముగ్గురు ఎమ్మెల్యేలు చేజారారు. జిల్లానుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నమ్మకస్తులు, బలమైన నేతలంతా టీడీపీవైపు వెళ్లడంతో నెల్లూరులో వైసీపీ ప్రయాణం ఇబ్బందిగా మారింది. ఈ దశలో సీఎం జగన్ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు. ట్రబుల్ షూటర్ గా ఆ జిల్లాకు స్థానిక నాయకుడైన విజయసాయిరెడ్డిని అక్కడకు పంపించారు.నెల్లూరు జిల్లాకు చెందిన విజయసాయిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నా.. ఎప్పటికప్పుడు జిల్లా రాజకీయాలపై ఆయన దృష్టిసారించేవారు. ఇప్పటి వరకు అంతా బాగానే ఉంది అనుకున్నా.. వీపీఆర్ పార్టీని వీడటంతో జిల్లాలో అలజడి మొదలైంది. ఆయనతోపాటు చోటామోటా నేతలంతా టీడీపీలోకి వెళ్లిపోయారు. ఈ దశలో పార్టీకి పునర్వైభవం రావాలంటే విజయసాయి అవసరం అని భావించిన జగన్.. ఆయన్ను నెల్లూరు నుంచి లోక్ సభ బరిలో నిలిపారు. ఇప్పటి వరకు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న వేమిరెడ్డి టీడీపీలోకి వెళ్లడంతో ఆ స్థానాన్ని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఇచ్చారు. ఇటీవల తూర్పు రాయలసీన ఉపాధ్యాయుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు సీఎం జగన్. ఇప్పటికే ఆయన నెల్లూరు సిటీ నియోజకవర్గ సమన్వయకర్తగా కూడా ఉన్నారు. దీనితోపాటు ఆయన్ను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు జగన్. ఓ దశలో నెల్లూరు సిటీ అభ్యర్థిగా చంద్రశేఖర్ రెడ్డి పేరు వినిపించినా.. జగన్ మాత్రం తొలిసారి మైనార్టీలకు అవకాశం ఇచ్చారు. నెల్లూరు సిటీలో మైనార్టీల ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అదే వ్యూహంతో ఆయన అక్కడ మైనార్టీ అభ్యర్థిని బరిలో నిలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పై ఉన్న వ్యతిరేకతను కూడా తగ్గించేందుకు జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అనిల్ ని నర్సరావుపేట ఎంపీ అభ్యర్థిగా పంపించారు. నెల్లూరు సిటీలో నారాయణకు ప్రత్యర్థిగా మైనార్టీని బరిలో నిలిపారు. మొత్తమ్మీద కీలక నేతలంతా చేజారినా నెల్లూరులో పట్టు నిలుపుకోడానికి సీఎం జగన్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. విజయసాయిరెడ్డితో మంత్రాంగం మొదలు పెట్టారు. నేతలు పార్టీ వీడినా, కేడర్ చెదిరిపోకుండా కాపాడే బాధ్యత విజయసాయికి అప్పగించారు. ఆయన వ్యూహాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

# సకుటుంబసమేత సపరివారంగాఫ్యాన్ క్రిందకు ముద్రగడ



కాకినాడ, మార్చి 7 మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 12న ఆయన వైసీపీలో చేరే అవకాశం ఉంది. ముద్రగడ ఇంటికి వైసీపీ నేత జక్కంపూడి గనేశ్ వెళ్లి చర్చలు జరిపారు. వైసీపీలో చేరాలని ఆహ్వానించారు. వైసీపీ ఎంపీ, ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ రీజనల్ కోర్డినేటర్ మిథున్ రెడ్డి ముద్రగడతో ఫోన్ లో మాట్లాడారు.. వైసీపీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పెద్దాపురం లేదా పిఠాపురం సీట్లలో ఒక చోట ముద్రగడకు లేదా ఆయన కుటుంబసభ్యులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. దీంతో పద్మనాభం ఓకే చేసినట్లుగా చెబుతున్నారు. ముద్రగడ పద్మనాభం జనవరి ఒకటో తేదీన భారీ విందు సమావేశం పెట్టారు. ఈ సమావేశంలో వైసీపీలో చేరుతారని ప్రకటిస్తారని అనుకున్నారు. కానీ ఆయన ప్రకటించలేదు. తర్వాత వైసీపీలో చేరేది లేదన్నారు. జనసేనలో చేరుతానని ప్రకటించారు. అయితే పవన్ కల్యాణ్ ముద్రగడ నివాసంకు వచ్చి పార్టీలోకి ఆహ్వానించే అవకాశం ఉన్నట్లుగా కొన్ని పరిణామాలు కూడా చోటు చేసుకున్నాయి. పవన్ ఇంటికి వచ్చి ఆహ్వానిస్తారని అనుకున్నా రాకపోవడతో ముద్రగడ అసంతృప్తి వ్యక్తం చేశారు. టీడీపీ ? జనసేన పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ సీట్లలో పోటీ చేస్తుంది. దీనిపై ముద్రగడ పవన్ కల్యాణ్ కు లేఖ రాశారు. జనసేన తక్కువ సీట్లు తీసుకుందన్నారు. ఈ లేఖ తరువాత పవన్ టీడీపీ ? జనసేన నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. పార్టీ మద్దతు దారులు నాకు సలహాలు ఇవ్వద్దు.. నాపై నమ్మకం ఉంటే నాతో కలిసిరండి అంటూ వ్యాఖ్యానించారు. దీంతో ముద్రగడ జనసేనకు దూరమైనట్లు.. వైసీపీలో చేరుతారని ప్రచారం జరుగుతూ వచ్చింది. ఆయన వైసీపీ తరపున పిఠాపురం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతారని, ఒకవేళ ఆయన పోటీ చేయకపోయినా ఆయన కుమారుడు పోటీ చేస్తారని వైసీపీ వర్గాలు పేర్కొంటూ వచ్చాయి. ఈ క్రమంలో పిఠాపురంర ఇంచార్జ్.. వంగా గీతను.. పిలిపించి మాట్లాడారు సీఎం జగన్. పవన్ కల్యాణ్ పోటీ చేస్తే మార్పు ఉండవచ్చని చెప్పారు. ముద్రగడ పద్మనాభం సీనియర్ నేత. టీడీపీ హయాంలో కాపు రిజర్వేషన్ల కోసం పోరాడారు. తునిలో ఆయన నిర్వహించిన సభ ఉద్రిక్తతకు దారి తీసింది. రైలు ను కూడా తగులబెట్టారు. అయితేతర్వాత రిజర్వేషన్ల ఉద్యమాన్ని వదిలేశారు. వైసీపీతో దగ్గరగావ్యవహరిస్తున్నారు.. మళ్లీ జనసేనకు దగ్గరయ్యారు. ఇప్పుడు మళ్లీ వైసీపీకి వెళ్తున్నారు

# జేసీ బ్రదర్స్ సర్దుకుపోదాం...

అనంతపురం, మార్చి 7,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన పాలనలో చంద్రబాబుకు మాత్రం ఒక మంచి పని చేసినట్లే కనపడుతుంది. పార్టీలో టిక్కెట్లు దక్కకపోయినా మొండిపట్టు పట్టే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. సర్దుకుపోదాం అనే రీతిలో టీడీపీ నేతలు వచ్చారంటే దానికి చంద్రబాబు కంటే జగన్ కారణమని చెప్పాలి. ఈ ఐదేళ్ల పాలనలో ఏ నియోజకవర్గంలోనూ టీడీపీ నేతకు వైసీపీ ప్రభుత్వం కంటి మీద కునుకు లేకుండా చేసింది. రోడ్డు మీదకు వస్తే కేసులు పెట్టి లోపల పడేయడమే. అందుకే అనేక మంది నేతలు తమ రాజకీయ జీవితంలో ఎన్నడూ లేని విధంగా జైలు పాలయ్యారు. టీడీపీలో పదుల సంఖ్యలో నేతలు అనేక కేసులు ఈ ఐదేళ్లలో ఎదుర్కొనడమే కాకుండా ఊచలు లెక్కలు పెట్టి ఎలాగోలా బెయిల్‌పై బయటపడ్డారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దగ్గర నుంచి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, దేవినేని ఉమ, దూళిపాళ్ల నరేంద్ర, కొల్లు రవీంద్ర ఇలా ఒకరేమిటి చెప్పుకుంటూ పోతే ఎందరో నేతలు జైలుకు వెళ్లి వచ్చారు. దీంతో మిగిలిన నేతలు బయటకు రావడానికే భయపడ్డారంటే అతిశయోక్తికాదు. ఒక దశలో టీడీపీ పరిస్థితి ఇలా తయారయిందేందన్న భావన ఆ పార్టీ కింది స్థాయి కార్యకర్తల్లో కలిగింది. బయటకు వస్తే కేసులు పెడుతుండటంతో ఎందుకొచ్చిన గొడవ అని భావించి మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నారాయణ వంటి వాళ్లు అయితే హైదరాబాద్‌కే పరిమితమయ్యారు. వారి వ్యాపారాలను చూసుకుంటూ నియోజకవర్గాన్ని కూడా పక్కన పెట్టారు. ధీటుగా ఎదుర్కొన్న... అనంతపురంలోనూ పరిటాల కుటుంబం, జేసీ ఫ్యామిలీ మాత్రం ఒకింత యాక్టివ్ గానే తొలి నుంచి కనిపించారు. అయితే ఈసారి ఎన్నికల్లో ఆ రెండు కుటుంబాలకు రెండేసి టిక్కెట్లు గ్యారంటీ అని అందరూ అనుకున్నారు. పరిటాల కుటుంబం నుంచి రాప్తాడుకు పరిటాల సునీత, ధర్మవరం నుంచి పరిటాల శ్రీరామ్ పోటీ చేయాలని భావించారు. ధర్మవరానికి శ్రీరామ్ ను చంద్రబాబు ఇన్‌ఛార్జిగా నియమించారు. అలాగే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ గా గెలిచిన జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం వైసీపీని ధీటుగా ఎదుర్కొన్నారు. తాను అరెస్టయినా కూడా పెద్దగా బాధపడలేదు. ఆయన సవాల్‌కు ప్రతి సవాల్ విసురుతూ తాడిపత్రి టీడీపీ క్యాడర్ లో ధైర్యాన్ని నూరిపోశారంటే నిజమనే చెప్పాలి కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక కుటుంబానికి ఒకే టిక్కెట్ అనే నినాదాన్ని బయటకు తీసుకు వచ్చారు. జేసీ కుటుంబానికి తాడిపత్రి అసెంబ్లీ సీటు, అనంతపురం పార్లమెంటు నియోజకవర్గం టిక్కెట్ కోరారు. తాడిపత్రి నుంచి జేసీ అస్మిత్ రెడ్డి, అనంతపురం పార్లమెంటు నుంచి జేసీ పవన్ కుమార్ రెడ్డి పోటీ చేయాలని భావించారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేకపోయినా తాము సర్దుకుపోతామని జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రకటించారంటే చంద్రబాబు నిర్ణయం ఫైనల్ అని చెప్పేయడమే. తమకు రెండు సీట్లు దక్కించుకోవడం కన్నా, జగన్ ను గద్దె దింపడమే లక్ష్యమని వారు భావిస్తున్నారు. ప్రతి నియోజకవర్గం నేత మనసులోనూ ఇదే పరిస్థితి. అందుకే జగన్ తనకు తెలియకుండానే చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో మంచి పని చేసినట్లయింది.

# అనకాపల్లి లో చేయూత కార్యక్రమం

అనకాపల్లి,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగమైన చేయూత లబ్ధిదారులకు నాలుగో విడత లబ్ధిని అందించే కార్య క్రమాన్ని అనకాపల్లి జిల్లాలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వ హిస్తున్నాయి. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ సభ ఎన్నికల శంఖా రావానికి నాంది పలుకుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమ ర్నాథ్ ఇప్పటికే ప్రకటించారు. దీంతో వైసీపీ శ్రేణులు రెట్టించిన ఉ త్సాహంతో ఈ సభను విజయవంతం చేయడానికి సిద్ధమవు తున్నారు. ఈ సభలో జగన్మో హన్ రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నా రని పార్టీ నాయకులు విశ్లేషిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మా ట్లాడుతూ వైయస్సార్ చేయూత నాలు గో విడత కార్యక్రమంలో భాగంగా పిసినికాడలో ఏర్పాటు చేసిన సభ నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 25 లక్షల మందికి చేయూత లబ్ధిని అందించనున్నారని చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు ఐదు సంవత్సరాలలో సుమారు 70 వేల రూపాయల లబ్ధిని అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కు తుందని అన్నారు.

# శ్రీకాళహస్తి క్షేత్రంలో బ్రహ్మోత్సవం నాలుగో రోజు గంధర్వరాత్రి ఉత్సవం.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు వేడుకలు శ్రీకాళహస్తి క్షేత్రంలో గంధర్వరాత్రి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో అర్చక, వేద పండితులు.. జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి.. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ మహామంగళహారతి ఇచ్చి స్వామి, అమ్మ వార్లను చతుర్మాఖ మాడవీధుల్లో రావణ, మయూర , వాహనాల సేవ నిర్వహించారు. భక్తాగ్రేసరుడైన రావణ వాహనంపై, శ్రీకాళహస్తీశ్వర స్వామి, మయూర వాహనంపై జ్ఞానప్రసూనాంబ పుర విహారం చేశారు. విద్యుత్ దీపాల కాంతిలో జరిగిన ఊరేగింపులో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవార్ల దివ్య మంగళ రూపాన్ని దర్శించకున్నారు.

# పాతపట్నం వైకాపాలో వర్గపోరు

శ్రీకాకుళం ,శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం వైసిపి లో వర్గ పోరు మరోసారి బయట పడింది.. సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ని అభ్యర్థి గా ప్రకటిస్తే ఓడిస్తాం అంటూ ద్వితీయ శ్రేణి నాయకులు స్పష్టం చేస్తున్నారు. పాతపట్నం నియోజక వర్గం లో వైసీపీ హ్యాట్రిక్ విజయం సాధించాలంటే స్థానిక అభ్యర్థి లోతుగెడ్డ తులసి వర ప్రసాద రావు ను బరిలో దింపాలని పలువురు వైఎస్ఆర్సీపీ నేతలు,కార్యకర్తలు అధిష్టానం కి సూచించారు..వైసీపీ అభ్యర్థి ప్రకటన బట్టి తమ నిర్ణయం ఉంటుందని డెడ్ లైన్ పెట్టారు.. నియోజక వర్గం లోని కొత్తూరు లో జగన్ ముద్దు, రెడ్డి శాంతి వద్దు అంటూ ప్రత్యేకం గా సమావేశం నిర్వహించారు... ఈ సమావేశానికి నియోజక వర్గంలో 163 గ్రామ పంచాయితీ ల్లో 322 బూత్ ల నుంచి పెద్ద ఎత్తున హాజరయ్యారు.. రెడ్డి శాంతి ని మార్చండి.. సరైన అభ్యర్థి ని ప్రకటించండి అంటూ వైఎస్ఆర్ సిపి జిల్లా కోశాధికారి లోతు గెడ్డ తులసి వర ప్రసాద రావు హితవు పలికారు.ఆమె పేరు చెబితే వ్యతిరేకత, పర్యటిస్తే నియోజక వర్గంలో గ్రామాలు తరిమి కొడుతున్నారనీ తెలిపారు..నేతలు, కార్యకర్తలు, ప్రజలు అభిప్రాయానికి అనుగుణంగా నడుస్తా ఈ సందర్భం గా అని వైఎస్ఆర్ సిపి జిల్లా కోశాధికారి లోతు గెడ్డ తులసి వర ప్రసాద రావు స్పష్టం చేశారు..సొంత పార్టీ నేతలను,కార్యకర్తలను హింసించి పార్టీ కి మాయని మచ్చ లా మారిన శాసన సభ్యురాలు రెడ్డి శాంతి కి టికెట్ కేటాయించే దుస్సాహసం చేస్తారని ఎవరు అనుకోరని అభిప్రాయ పడ్డారు..ఆమెకే సీటు ఇస్తే తాము ఆమెను ఓడించేందుకు సిద్దం అని పలువురు నేతలు తెలిపారు.. నియోజక వర్గ ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు..

# జగన్ ను ఫాలోఅవుతున్న చంద్రబాబు



విజయవాడ, మార్చి 7 చంద్రబాబు యూ టర్న్ తీసుకున్నారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో జగన్ ను తప్పుపట్టిన ఆయన.. ఇప్పుడు జగన్ నే అనుసరించడం విశేషం. ఉచితాలతో రాష్ట్రాన్ని శ్రీలంక గా మార్చేశారని, మరో వెనిజులలాగా మార్చేశారని ఆరోపించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అభివృద్ధిని 20 సంవత్సరాల పాటు వెనక్కి నెట్టారని కూడా విమర్శలు చేసిన సంగతి విధితమే. అయితే ఇప్పుడు చంద్రబాబు అవే సంక్షేమ పథకాలతో ప్రజలకు దగ్గర కావాలని చూడడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఇన్నాళ్లు చంద్రబాబుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్ కోల్పోవడం ఖాయం అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.చంద్రబాబు అంటే ముందుగా గుర్తొచ్చేది అభివృద్ధి. ఆయన సంక్షేమానికంటే అభివృద్ధికి ప్రాధాన్యమిస్తారు. కానీ ఎన్నికల్లో గెలవడానికి ఆయన సంక్షేమ తారకమంత్రాన్ని పఠిస్తున్నారు. జగన్ కు మించి పథకాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఉమ్మడి మేనిఫెస్టోలో భాగంగా కీలక పథకాలను ప్రకటించనున్నారు. అయితే అవన్నీ ఆర్థిక భారంతో కూడుకున్నవే. ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చి జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని.. బట్టన్ నొక్కుడుకు పరిమితం అయ్యారని చంద్రబాబు తరచూ విమర్శలు చేస్తూ వచ్చారు. ఇప్పుడు తాను సైతం బటన్లు నొక్కుతానని ప్రజలకు తేల్చి చెప్పడం విశేషం.టిడిపి, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జయహో బీసీ సభ నిర్వహించారు. చంద్రబాబుతో పాటు పవన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రకటనలు చేశారు. టిడిపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పింఛన్ మొత్తాన్ని నాలుగు వేలకు పెంచుతామని ప్రకటన చేశారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని స్పష్టం చేశారు. బీసీల డిఎన్ఏ లోనే తెలుగుదేశం పార్టీ ఉందన్న విషయాన్ని ప్రస్తావించారు. వెనుకబడిన వర్గాల వారికి రాజకీయ, ఇతరత్రా అవకాశాలు ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. అందుకే బీసీ ఒక ప్రణాళిక అమలు కోసం రూ.1.50 లక్షల కోట్లు కేటాయిస్తామని కూడా చంద్రబాబు ప్రకటన చేశారు. బీసీల్లోని 153 కులాలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటామని కూడా హామీ ఇచ్చారు. మత్స్యకారులకు ఇబ్బందికరంగా మారిన 217 జీవోను రద్దు చేస్తామని కూడా వివరించారు.వచ్చే ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి. అందుకే చంద్రబాబు సంక్షేమ పథకాలు ప్రకటించాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది. ఇప్పటికే సంక్షేమాన్ని పెద్ద ఎత్తున అమలు చేసి జగన్ ప్రజాభిమానాన్ని చురగొన్నారు. వైసీపీని ఢీకొట్టాలంటే అంతకుమించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న ప్రకటన తప్పకుండా చేయాలి. అయితే 2014లో కూడా చంద్రబాబు చాలా హామీలు ఇచ్చారు. కానీ అమలు చేయలేకపోయారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ నవరత్నాలను అమలు చేశారు. సంక్షేమ పథకాలను సైతం నిరంతరాయంగా కొనసాగించారు. కానీ అభివృద్ధి చేయలేకపోయారన్న అపవాదును మూట కట్టుకున్నారు. కానీ అభివృద్ధి అనే అంశంతో ముందుకు సాగాల్సిన చంద్రబాబు సంక్షేమ తారకమంత్రాన్ని అందుకోవడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. చంద్రబాబుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉంది. అయితే పార్టీని ఎలాగైనా అధికారంలోకి తీసుకురావాలన్న కృత నిశ్చయంతోనే చంద్రబాబు సంక్షేమ పథకాల ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. మరి దీనిని ప్రజలు ఎంతవరకు నమ్ముతారో చూడాలి.

# ముస్లిం మైనార్టీ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి.

## 10 న నంద్యాలలో మైనార్టీ హక్కుల మహా గర్జనను విజయవంతం చేయండి

నంద్యాల ,అనాదిగా అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతూ పేదరికంలో మగ్గుతున్న మైనార్టీ వర్గాల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. హరూన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ వర్గాల హక్కుల సాధన కోసం నంద్యాలలో ఈ నెల 10 న ముస్లిం మైనార్టీల హక్కుల మహా గర్జనకు వేలాది గా రావాలని పిలుపునిచ్చారు.దేశ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణ ఐక్యమత్యంగా పోరాడుదామని అన్నారు.రాష్ట్రంలో వాక్స్ చెందిన సుమారు66 వేళ భూములు వున్నా సగం భూ కబ్జా దారుల కబంధహస్తల్లో నలిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.కర్నూల్ జిల్లాలో సుమారు 30 వేల భూములు ,విలువైన స్థలాలు ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోందని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా రాజకీయ పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంక్ గా గుర్తించి పాబ్బం గడుపుతున్నారని అన్నారు.మైనార్టీలకు కంటి తుడుపు చర్యగా అధికారాలు లేని శాఖలు కేటాయిస్తూ చేతులు దులుపుకుంటున్నారు అని ఆరోపించారు.ముస్లిం మైనార్టీలు ఇప్పటికైనా మేల్కొని మన హక్కులు సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని అన్నారు.మా ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఆంధ్ర ప్రదేశ లో 66 వేల ఎకరాలకు పైగా ఉన్న వాక్స్ భూములు రక్షించాలి, అన్యాక్రాంతం అయిన భూముల పరిరక్షణ చేసి పేద ముస్లిం మైనార్టీలకు పంపిణీ చేయాలన్నారు. వక్స్ బోర్డ్ కు చెందిన స్థలాల్లో షాపింగ్ మాల్స్,కాంప్లెక్స్ లు నిర్మించి ముస్లిం మైనార్టీలకు లీజుకు ఇవ్వాలన్నారు.ప్రత్యేక ముస్లిం మైనార్టీ కార్పొరేషన్లను పునరుద్ధరించాలని ,పేద ముస్లిం లకు రుణ సదుపాయం కల్పించాలని అన్నారు.దేశ,విదేశీ చదువుల కోసం ఆర్థిక సహాయంతో పాటు స్కాలర్ షిప్స్ ఇవ్వాలన్నారు. షాదీ ముబారక్,పండుగ తొఫా పథకాలు అందించాలన్నారు.ఉర్దూ యూనివర్సిటీలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.ప్రతి జిల్లాలో వ వ క్స్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.కర్నూల్ లో శిధిలావస్థలో వున్న యునాని కాలేజీ అభివృద్ధికి నిధులు కేటాయించి భవనాలు నిర్మించాలని అన్నారు.అన్యాక్రాంతమైన వక్స్ భూములు గుర్తించడానికి గ్రూప్ వన్ స్థాయి అధికారిని నియమించి జుడిషియల్ అధికారాలు కల్పించాలని కోరారు.రాజకీయ పార్టీలు ఎంపి,ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు.అధికార పార్టీలు ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన నేతలకు ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్గిన మంత్రిత్వ శాఖలు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మార్చురీ అంబులెన్స్ వాహనాన్ని వితరణ చేసిన ఎడిఫై స్కూల్ అధినేత ప్రణీత్

తిరుపతి ,ఎడిఫై స్కూల్స్ కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ క్రింద జనతా సొసైటీ వారికి మార్చురీ అంబులెన్స్ వాహనాన్ని వితరణగా ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని ఎడిఫై స్కూల్ అధినేత ప్రణీత్ హర్షం వ్యక్తం చేశారు. తిరుచానూరులో గల ఎడిఫై స్కూల్ వారు జనతా సొసైటీ అనే స్వచ్ఛంద సేవా సంస్థకు మార్చురీ అంబులెన్స్ వాహనాన్ని వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎడిఫై స్కూల్ అధినేత ప్రణీత్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన పేదవారి శవాలను వారి సొంత గ్రామానికి తరలించడానికి అంబులెన్స్ వారు అధిక ధరలు వసూలు చేశారని గుర్తు చేశారు. చాలామంది పేదవారు డబ్బులు లేక బాధపడటం చూసి సమాజానికి నా వంతుగా మేలు చేయాలని తలంపుతో మార్చురీ అంబులెన్స్ వాహనాన్ని జనతా సొసైటీ వారికి వితరణగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని వాహనాలను అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎమరాల్డ్స్ కాలేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.మునిరత్నం మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ఎడిఫై స్కూల్ వారితో కలిసి మార్చురి అంబులెన్స్ వాహనాన్ని విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ వాహనం తిరుపతి పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ఉంటుందని 35 కిలోమీటర్లు వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు. మార్చురీ అంబులెన్స్ వాహన సేవలు ఉపయోగించుకోవాలంటే 98765 41085 నెంబర్ కు ఫోన్ చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎడిఫై స్కూల్ పి.ఆర్.ఓ రాజేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, నారాయణ స్కూల్స్ డీజీఎం,కొండలరావు ఎడిఫై స్కూల్ సిబ్బంది జనతా సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు

## భారత కీర్తిపతాకను రెపరెపలాడించి వారిందరో వారికి మరింత ప్రోత్సాహం దక్కాలి

హైదరాబాద్,మార్చి7 , క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఆకాశంలో ఎగురవేశారు. సానియా మిర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రు లు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది.గతంలో వరుసగా రెండేళ్లు సెమీ ఫైనల్ చేరి కాంస్య పతకాలతోనే సరిపెట్టుకుని, ఆ తర్వాత వరుసగా రెండేళ్లు ఫైనల్ చేరినా రజత పతకానికే పరిమితమైంది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. నిజానికి రియోలో ఒలంపిక్స్‌లో సింధు రజత పతకం, సాక్షి కంచు పతకం సంపాదించడంతో భారత్ పరువు నిలిపారు. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. సింధును స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. అలా చేయడం ద్వారా సింధు లాంటి ఎందరినో తయారు చేసుకోవాలి. సింధు సాధించిన విజయంతో దేశంలో బ్యాడ్మింటన్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సింధు గెలిచిన స్వర్ణపతకం దేశంలో షటిల్ విప్లవానికే కాకుండా క్రీడా విప్లవానికి, ప్రభుత్వాలు కళ్లు తెరవడానికి తెరతీయాలని కోరుకుందాం. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది. ఇప్పటిదాకా భారత బ్యాడ్మింటన్‌లో సాధించిన పురోగతి అంతా ఒక ఎత్తయితే.. సింధు స్వర్ణం గెలవడం మరో ఎత్తు. ఇకపోతే స్మృతి మంధానలాంటి వారుక్రికెట్‌లో అత్యున్నత స్థాయికి చేరారు. అన్నింటికిమించి కరణం మల్లేశ్వరి ఢిల్లీ స్పోర్ట్స్ వర్సిటీ విసి కావడం గర్వకారణం. అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.

# ఎన్ డీఏ కూటమిలోకి బీజేపీ

విజయవాడ, మార్చి 7, ఎన్‌డీఏ కూటమిలో తెలుగుదేశం పార్టీ చేరడం దాదాపు ఖరారైంది. ఈ నెల తొమ్మిదో తేదీన లాంఛనంగా తెలుగుదేశం పార్టీ ఎన్‌డీఏ కూటమిలో చేరనుందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు బీజేపీ అధినాయకత్వం నుంచి రాష్ట్ర నాయకత్వానికి సమాచారం అందినట్టు చెబుతున్నారు. గత నెలలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. పొత్తు చర్చల్లో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసి సుదీర్ఘంగా చర్చించారు. పొత్తు చర్చలు కొలిక్కి వచ్చాయని, ఒకటి, రెండు రోజుల్లో కూటమిలో తెలుగుదేశం పార్టీ చేరుతుందని ఇరు పార్టీల నేతలు చెబుతూ వచ్చారు. కానీ, బీజేపీ కూటమిలో ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ చేరలేదు. ఆ తరువాత ఇరు పార్టీల నేతల మధ్య చర్చలు కూడా సాగలేదు. మళ్లీ చంద్రబాబు ఢిల్లీకి వెళతారని, పవన్ కల్యాణ్ వెళ్లి మాట్లాడారంటూ ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే అనేక ఊహాగానాలు వచ్చాయి. పొత్తు మరి లేదంటూ కొన్ని వర్గాలు ప్రచారమూ చేశాయి. ఈ క్రమంలోనే పొత్తు ప్రక్రియ కొలిక్కి వచ్చిందని, ఈ నెల తొమ్మిదో తేదీన టీడీపీ, జనసేన పార్టీలు ఎన్‌డీఏ కూటమిలో చేరుతాయని చెబుతున్నారు.రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, పొత్తులు, ఇతర అంశాలపై చర్చించేందుకు బీజేపీ అగ్రనేతలు హోంమంత్రి అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సిద్ధమవుతున్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుతోపాటు కీలక నేతలు ఢిల్లీకి చేరుకున్నారు. వీరితో గురు, శుక్రవారాల్లో అమిత్ షా, జేపీ నడ్డా సమావేశమై తుది నిర్ణయం దిశగా చర్యలు తీసుకోనున్నారు. పొత్తు లేకపోయినా 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉన్నదీ, లేనిదీ ఈ సమావేశంలో అగ్రనేతలు తెలుసుకోనున్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ బీజేపీ కేంద్ర నాయకత్వంతో సత్సంబంధాలు కొనసాగిస్తోంది. కానీ, రాష్ట్రం నుంచి బీజేపీ సింబల్‌పై గెలిచే కొన్ని స్థానాలను అగ్రనాయకత్వం కోరుకుంటోందని తెలుస్తోంది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ సర్కారు బీజేపితో పొత్తుకు సిద్ధంగా లేదు. బయట నుంచి మాత్రం సహకారాన్ని ఎల్లప్పుడూ అందించేందుకు సిద్ధంగా ఉంటోంది. ఇదే ఇప్పుడు బీజేపీ అగ్రనాయకత్వాన్ని పొత్తు వైపు వెళ్లేలా చేస్తోందని అంటున్నారు. పొత్తులో భాగంగా కొన్ని సీట్లు తీసుకుని రాష్ట్రంలో ప్రాతినిధ్యం సంపాదించాలని బీజేపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే పొత్తుకు అగ్రనాయకత్వం సుముఖతను వ్యక్తం చేస్తున్నట్టు చెబుతున్నారు.పొత్తులో భాగంగా ఐదు ఎంపీ, తొమ్మిది నుంచి పది ఎమ్మెల్యే స్థానాలను బీజేపీ కోరే అవకాశముంది. ఎంపీ స్థానాల్లో అరకు, రాజమండ్రి, నర్సాపురం, తిరుపతి, రాజంపేట లేదా హిందూపురం ఎంపీ స్థానాలు ఉ న్నట్టు చెబుతున్నారు. అసెంబ్లీ స్థానాల్లో గుంటూరు వెస్ట్, విశాఖ నార్త్, జమ్మలమడుగు, కైకలూరు, ధర్మవరం, శ్రీకాళహిస్తతోపాటు తిరుపతి, గోదావరి, అనంతపురం జిల్లాల్లో ఒక్కో సీటు కోరే అవకాశముందని చెబుతున్నారు. ఇంకా, బలమైన నేతలు ఉంటే రాష్ట్ర నాయకత్వం కోరిక మేరకు ఆయా స్థానాలను కోరే చాన్స్ ఉందని, దాదాపు పొత్తు పూర్తయినట్టేనని చెబుతున్నారు.

# రెండు రోడ్డు ప్రమాదాలు..ఒకరు మృతి

నంద్యాల,నంద్యాల జిల్లా, ఆత్మకూరు పరిధిలో రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఆత్మకూరు మండలం, నల్లమల అడవి ప్రాంతంలోని బైర్లుటి సమీపంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఓ వ్యక్తి ని బొలెరో వాహనం ఢీకొనగా బైక్ పై వెళుతున్న ఉగన్న అనే 32 సంవత్సరాల యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి కరివేన గ్రామ సమీపంలో బైక్ పై వెళుతుండగా అదుపుతప్పి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. బైర్లుటి దగ్గర మృతి చెందిన వ్యక్తి కర్నూలు జిల్లా కల్లూరు మండలం పందిపాడు వాసిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనాలపై ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

# గాయపడిన పులికి చికిత్స

నంద్యాల ,నంద్యాల జిల్లా, ఆత్మకూరు అటవీ రేంజ్ పరిధిలోని ముసలిమడుగు బీట్ లో వేటగాళ్ల వేసిన ఉచ్చులో పడ్డ పెద్దపులికి వెటర్నరీ వైద్యుల సమక్షంలో చికిత్స అందిస్తున్నారు. గత నెల 25న వేటగాళ్లు వేసిన ఉచ్చులో పెద్దపులి చిక్కుకుంది అయితే పులి ఉచ్చును పెకిలించుకొని ఉచ్చుతో సహా అడవిలో తిరుగుతుండగా ట్రాప్ కెమెరాల్లో ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. గత పది రోజుల నుంచి మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఫారెస్ట్ అధికారులు దాదాపు 50 మంది సిబ్బందితో కలిసి శ్రమించి రిస్క్యూ ఆపరేషన్ నిర్వహించి పులికి మత్తుమందు ఇచ్చి బోనులో బంధించి ఉచ్చును ఫారెస్ట్ అధికారులు తొలగించారు. అనంతరం గాయపడిన పెద్ద పులిని బైర్లుటి సమీపంలోని నాగులుటి బేస్ క్యాంపుకు తరలించి గత మూడు రోజులుగా వెటర్నరీ వైద్యుల సమక్షంలో చికిత్స అందిస్తున్నారు. గాయపడిన పెద్ద పులి ఆడదని దాని వయస్సు మూడు సంవత్సరాలు ఉంటుందని టైగర్ నెంబర్ 128 గా ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. పెద్ద పులి గాయం నుండి పూర్తి గా కోలుకున్న అనంతరం ఫారెస్ట్ అధికారులు తిరిగి యధావిధిగా అడవిలో వదిలిపెట్టనున్నారు. పెద్ద పులి ఆరోగ్య స్థితిని బట్టి అవసరమైతే ఉ న్నతాధికారుల ఆదేశాల మేరకు మెరుగైన వైద్యం కోసం తిరుపతి జూకు తరలించే యోజనలో ఉన్నట్లు తెలుస్తోంది

# హంస , చిలుక, వాహనంపై విహరించిన శ్రీకాళహస్తి స్వామిఅమ్మవార్లు

తిరుపతి జిల్లాలో వెలసిన శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతొంది. నేడు గురువారం ఉదయం హంస ,చిలుక, వాహనాలపై స్వామి అమ్మవార్లు విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శ్రీకాళహస్తి ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు దివ్య అలంకారాలు చేసి మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. స్వామి వారిని హంస వాహనంపై, అమ్మవారిని చిలుకవాహనంపై కొలువు తీర్చి విశేష హారతులు సమర్పించారు. అనంతరం నాలుగు మాడ వీధుల్లో భక్తుల శివ నామస్మరణలు చేస్తూ డమకరాలు మోగిస్తూ శంఖారావాలు పట్టిస్తూ వాహన సేవను దర్శించుకుంటూ భక్తులు కర్పూర నీరాజనాలు పట్టి, హరహర మహాదేవ్ అంటూ ప్రణమిల్లారు. హంస ఏ విధంగా పాలు నీరును వేరు చేస్తుందో, అదే విధంగా భక్తులలో చెడు గుణాలను తొలగించి మోక్షమార్గంలో సాగేలా చేస్తారని, హంస వాహన విశిష్టతను పురాణాలు తెలుపుతున్నాయి. ఆలయ వేద పండితులు శివప్రసాద్ శర్మ తెలియజేశారు.

# ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి గంగులతోనే సాధ్యం.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తున్న నాయకులు





.నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:–ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి గంగులతోనే సాధ్యమని గురువారం రుద్రవరం మండల పరిధిలోని 22 గ్రామాలలో 26 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిగాయి. ఉదయం నుంచి ఆయా గ్రామాలలో నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, సిసి రోడ్లు, బీటీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, పుట్టాలమ్మ క్షేత్రం ఆలయ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామాలలో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యేకు వైసిపి నాయకులు, కార్యకర్తలు గజ పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో జరిగిందన్నారు. నేడు ఏ పల్లెలో చూసినా అభివృద్ధి కనబడుతుందన్నారు. ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజయ పాల డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డి, విజయ పాల డైరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, ఎంపీపీ మబ్బు బాలస్వామి, ఎంపీడీవో రామచంద్ర, పి ఆర్ ఏ ఈ వెంకటరాముడు, మండల సచివాలయ కమిటీ చైర్మన్ పాణ్యం నాగేష్, ఆయా గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నూతన ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకలు

ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు.



నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:–మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో కొలువైన లక్ష్మీదేవి, చెన్నకేశవ ,లక్ష్మీ నరసింహ స్వామి ధ్వజ స్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకలు గురువారం ఘనంగా ముగిశాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాయి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండల సచివాలయ కన్వీనర్ పాణ్యం నాగేష్, సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి, దేవాలయ కమిటీ చైర్మన్ శూలం ప్రభాకర్ తదితరులు భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్ర రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు పాణ్యం చంద్ర, మాజీ సర్పంచ్ జయరాముడు, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.



# బలబద్రపురంలో టిడిపి క్యాడర్ కు తిరిగి లేదు...

## గ్రామ తెలుగుదేశం నాయకులు

బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి7 మార్చి:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో అప్పటికీ ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ కేడర్ కి డొకా లేదని ఆనాటి కాలంలో ఉండే నాయకులు ఆ కాలంలో పనిచేస్తే ఈ కాలంలో ఉండే నాయకులు బలబద్రపురం గ్రామంలో అధికార పార్టీ అక్రమాలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటూనే కేడర్ సంపాదించుకున్నారని అదేవిధంగా రంగంపేట పెద్ద అలియాస్ అప్పారెడ్డి కుమారుడు. సత్యనారాయణ రెడ్డి,రంగంపేట సత్యనారాయణ రెడ్డికుమారుడు దొరబాబు. సత్తిరెడ్డి,రంగంపేట సాంబశివారెడ్డి కుమారుడు. సత్యనారాయణ



రెడ్డి, రంగంపేటసూరా రెడ్డికుమారుడు దుర్గారెడ్డి ఇలా రంగంపేట పెద్ద అలియాస్ అప్పారెడ్డి కుటుంబీకులు వాళ్లందరూ 2024 లో రామకృష్ణారెడ్డి గెలుపుకి కృషి చేస్తున్నారాని ఇంకా కొంతమంది వ్యాపార రీత్యా దూర ప్రాంతాల్లో ఉండటం వలన ప్రత్యక్షంగా లేకపోయినా పరోక్షంగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉంటున్నారని అది నచ్చని వైకాపాకు చెందిన నాయకులు లేనిపోని దుష్ప్రచారాలు చేసి మైండ్ గేమ్ ఆడుతుందని బలబద్రపురంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి వచ్చే నాయకులను నానా తంటాలు పడి ఆపుకునే ప్రయత్నం చేస్తున్నారని కొంతమందిని బెదిరింపులకు గురిచేసి ఆపుకుని కేడర్ కాపాడుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం అటువంటి ఏమీ లేకుండానే వస్తా అనే వాళ్లకి ఆహ్వానం పలుకుతుందని తెలుగుదేశం పార్టీపై గ్రామంలో పెరుగుతున్న అభిమానానికి తట్టుకోలేక పైకాపాకు చెందిన నాయకులు లేనిపోని అపోహల్తో వార్తలు ప్రచురిస్తున్నారని ఇప్పటికీ ఎప్పటికీ బలబద్రపురం గ్రామంలో కేడర్ బలంగానే ఉందని ఈ క్షణాన ఎన్నికలు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని గత కాలం పెద్దలు ఇచ్చిన గుండె నిబ్బరంతోనే ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు

# విద్యుత్ పనుల కారణంగా విద్యుత్ కి అంతరాయం



బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి :ఏపీ ట్రాన్స్కో వారి 220కేవీ సామర్లకోట సబ్స్టేషన్ లో కొత్త లైన్ల నిర్మాణపనులలో భాగంగా ఒక కొత్త టవర్ నిర్మించుట కొరకు సామర్లకోట నుండి బిక్కవోలు కు వెళ్ళు ప్రధాన 132కేవీ లైన్ విద్యుత్ ఆపవలసి ఉంటుంది. దీనికి సంబంధించి రంగాపురం, బిక్కవోలు, సింగంపల్లి, ఆనూరు, బలభద్రపురం, పేరా రామచంద్రాపురం రాయవరం ఏరియా లలో ఈనెల 9 తేదీ అనగా శనివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6:30గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వచ్చే అవకాశం ఉంది. కావున యావన్మంది ప్రజానీకం సహకరించవలసినదిగా మరియు తగు ఏర్పాట్లు చేసుకోవలసినదిగా ట్రాన్స్కో ఈఈ జొన్నాదుల రామారావు మరియు పెద్దాపురం ఈఈ ప్రభాకర్, రాజమండ్రి రూరల్ ఆపరేషన్స్ ఈఈ శ్రీధర్ వర్మ తెలియజేశారు పత్రికా ముఖంగా తెలియజేశారు

# ఆళ్లగడ్డ, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తు న్న భూమా అఖిలప్రియ,ను అత్యధిక మెజార్టీ తో గెలిపించండి..

## ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి..









దొర్నిపాడు, మార్చి:07, శ్రీ ప్రస్థానం న్యూస్:– రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి టిడిపి – జనసేన కూటమిలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా భూమా అఖిల ప్రియ,ను అత్యదిక మెజార్టీ తో గెలిపించాలని ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి, ప్రజలను కోరారు.. మండలం లోని చాక రాజు వేముల గ్రామంలో రెండవ రోజైనా గురువారము నాడు జరిగిన బాబు షురిటి భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి,పాల్గొన్నారు. ఈ సంధర్భంగా భూమా జగత్ విఖ్యాత రెడ్డి,కి తెలుగు దేశం పార్టీ నాయకులు, వడ్ల మూడి మల్లేష్ చౌదరి, లింగుట్ల వెంకట నాయుడు, గంగారం కృష్ణా రెడ్డి,కార్యకర్తలు ప్రజలు, ఘన స్వాగతం పలుకుతూ గ్రామానికే ఆహ్వానించారు.. అనంతరము రాష్ట్ర బావి తరాల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని సుపరిపాలన అందిచాలన్న లక్ష్యం గా చేసుకొని టిడిపి. జాతీయ అద్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వర్యులు గౌ " శ్రీ"నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల నిర్వహణలో భాగంగా మినీ మేనిఫెస్టో లో రూపొందుపరిచిన ఆరు గ్యారెంటీ లపై గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా ప్రజలకు అర్థం అయ్యేలా చదివి వివరించారు. స్వర్గీయ శ్రీ భూమా శోభ నాగిరెడ్డి వారసత్వం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా భూమా అఖిల ప్రియ,ను మీ అందరి ఆడబిడ్డ గా భావించి భారీ మెజారిటీతో విజయం సాధించేలా ప్రజలందరూ కూడా ఆశీర్వదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు డీలర్ రమణయ్య, చేకూరి నారాయణ స్వామి, కొత్త పల్లి సురేంద్ర,మాజీ సర్పంచ్,లు కనాల దస్తగిరి,బి. చిన్న నాగన్న,కాకర్ల కేశవ నాయుడు భూమా ప్రతాప్ రెడ్డి, గోపాల్ నాయుడు,బూషి రెడ్డి భాస్కర్ రెడ్డి, మల్బురి దయానంద రావు, తలారి చౌడ య్య, జాకుర్ బాషా, మీరా వలి, భూమా అభిమానులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# వేదావతి ప్రాజెక్టు కోసం పాదయాత్ర ఆలూరు నియోజకవర్గం ప్రజా సంఘాలు యువకులు.



హాలహర్వి ప్రస్థానం న్యూస్ మార్చ్ 07 :– వేదవతి ప్రాజెక్టు కోసం నడుంబించిన ఆలూరు నియోజకవర్గం యువకులు వేదవతి నది ప్రాజెక్టు సాధన సమితి ప్రజా సంఘాలు నాయకులు ఆలూరు సురేంద్ర, ఎల్లార్తి అర్జున్,పచ్చారపల్లి జనార్ధన, పెద్దహోతూరు మధు,సురేంద్ర, అగ్రహారం కుభేర స్వామి, పెద్దహోతూరు రమేష్,సిద్దాపురం లేపాక్షి తదితర యువనాయకులు ఆధ్వర్యంలో గురువారం ఉదయం శ్రీ గాదిలింగేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి గూళ్యం నుంచి ఆలూరు వరకు వేదావతి ప్రాజెక్టు సాధన చైతన్య పాదయాత్ర. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూవేదావతి ప్రాజెక్టును 8 టి.ఎమ్.సిలతో పూర్తి చేసి ఆలూరు నియోజకవర్గం ప్రజలకు తాగు నీరు, అలాగే లక్ష ఎకరాలకు సాగునీరును ఇవ్వాలని ఆలూరు నియోజకవర్గం సస్య శ్యామలం కావాలంటే వేదవతి నగరడోణ ప్రాజెక్టులను పూర్తి చేసి హంద్రీనీవా కాలువకు తూము ఏర్పాటు చేసి ఆలూరు బ్రాంచ్ (ఏబీసీ )కి సాగునీటినీ అందించాలి అలాగే వేదవతి నీటిని హాలహర్వి ,ఆలూరు హోళగుంద ,చిప్పగిరి , మండలాలకి కాకుండా ఆస్పరి మండలం వరకు కొనసాగించాలి అని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఆలూరు నియోజకవర్గ యువకులు గూళ్యం నుంచి పచ్చారపల్లి, బాపురం, హాలహర్వి, కురువళ్ళి, అగ్రహారం మీదుగా ఆలూరు వరకు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు.యువకులు చేపట్టిన పాదయాత్రలో మద్దతు తెలిపిన పచ్చారపల్లి భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ , హాలహర్వి మండల వైఎస్ఆర్సిపి వైస్ ఎంపీపీ నాగేష్, ఆర్.ఎం.పి నరసప్ప , ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే హాలహర్వి మండల తహశీల్దార్ కె బ్యూలా, ఆలూరు మండల తహశీల్దార్ కు వేదావతి ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా మేము ఇచ్చిన అర్జీని పై అధికారులకు సిఫారసు చేయాలనీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.పాదయాత్ర చేపట్టిన యువకులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున,తిమ్మప్ప, మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేసి నేను సైతం వేదావతి నది ప్రాజెక్టు కోసం మీతో భాగస్వామ్యం అవుతామని పాదయాత్రలో పాల్గొని ఆలూరులో తహశీల్దార్ కార్యాలయం వరకు అలాగే ఆలూరు అంబెద్కర్ సర్కిల్ వరకు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుళువాయి సూరి,మహేష్,అంజిని,గూళ్యం వెంకటేష్, మల్లికార్జున, రాజేష్, చంద్ర, భీమలింగ, హాలహర్వి వీరభద్ర గౌడ్, ఈశ్వరప్ప ,పాండు , సుధాకర్ , తిమ్మప్ప ,వన్నప్ప ,శ్రీనివాసులు , శంకర్ గౌడ్ , కాళింగ ,నాజీర్ , రమేష్ ,మధు , బసవరాజు , హనుమయ్య, సుంకన్న , తదితర యువ నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం.

మంటలలో కాలుతున్న గుడిసె.



నంద్యా రుద్రవరం–శ్రీ ప్రస్థానం:–మండల పరిధిలోని రెడ్డిపల్లె దళిత కాలనీలో గురువారం సంభవించిన అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధమైంది. ఈ ప్రమాదంలో గ్రామానికి బిజ్జం మాధవి కి చెందిన గుడిసెలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి గుడిసె పూర్తిగా దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రమాదంలో దాదాపు రూ1 లక్ష విలువచేసే వంట సామాగ్రి, దుస్తులు, దాన్యపు బస్తాలు పూర్తిగా కాళీ బూడిద అయ్యాయన్నారు. గ్రామస్తులు సకాలంలో స్పందించి మంటలు పూర్తిగా ఆర్పివేశారు. రెవెన్యూ అధికారులు దద్ధమైన గుడిసెను పరిశీలించి బాధితురాలకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

# రోడ్డు బద్దలు కొట్టిన విద్యుత్ ఎల్ ఐ కి నోటీసులు బిక్కవోలు

బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి7 మార్చి:బిక్కవోలు మండలం బలభద్రపురం లో విద్యుత్ స్తంభం 44ను మార్చే నెపం తో ఎటువంటి అనుమతులు లేకుండా పంచాయతీ కి చెందిన సీసీ రోడ్డు ను బద్దలు కొట్టడం పై బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కర్రి రామ కృష్ణా రెడ్డి పిర్యాదు మేరకు ఈ రోజు బలభద్రపురం పంచాయతీ కార్యదర్శి లైన్ ఇన్స్పెక్టర్ చినబాబు కి నోటీసులు జారీ చేసియున్నారు. విద్యుత్ పోలు మార్చమని అడిగిన వెంటనే డబ్బులు కట్టేయ్యమని తొందర పడి పోలు మార్చడానికి ప్రయత్నం చేస్తున్న విద్యుత్ అధికారులు పై ఇప్పటికే పలు ఆరోపణలు ఉన్నాయి. మార్చిన ఐరన్ స్తంభాలు ఎక్కడికి వేడుతున్నాయెూ అనే అనుమానం స్థానికంగా వుంది. అసలు స్తంభం మార్చేప్పుడు పంచాయతీ అనుమతులు తీసుకోవాలి అనే కనీస రూల్ కూడా పాటించని అధికారులను ప్రశ్నించిన మీడియా గౌరవ అధ్యక్షులు పైన వారి కుటుంబ సభ్యులపైన విరుచుకుపడిన ఎల్ ఐ పై ఆయన పిర్యాదు చేసిన విషయం విదితమే.రోడ్డు తవ్వడానికి ఉన్న అనుమతులు తో కూడిన వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చి యున్నారు.



# భలభద్రపురంలో ఇళ్ల స్థలాల పంపిణీ



బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి:అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం లో ఇళ్ల స్థలాల లబ్దిదారులకు పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లను ఈ రోజు గురువారం వైసీపీ కన్వీనర్ నల్లమిల్లి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బలభద్రపురం గ్రామం లో జగనన్న కోలనీ లో సుమారు 800మంది నిరుపేద లకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఈ పట్టాలను డాక్యుమెంట్లకింద మార్పు చేసి వారికి సర్వ హక్కులు కల్పిస్తున్నారు. ఈ రోజు సచివాలయం 2లో ఈ డాక్యుమెంట్ లను లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లోసర్పంచ్ బుంగా రామా రావు ఎంపీటీసీ చిన్నం వీర రాఘవ రెడ్డి, ఆనందరెడ్డి, మల్లిడి వీర రాఘవ రెడ్డి అలియాస్ చిన్న చంటి,సొసైటీ శ్రీను దేవస్థానం చైర్మన్ ద్వారంపూడి వెంకట కృష్ణా రెడ్డి,జి లాజరు బాబు,యెల్ల బుచ్చి లింగం, ద్వారంపూడి సోమేశ్వరరెడ్డి, కొర్ల వీరబాబు కొవ్వూరి వెంకట రెడ్డి కొనాల రామ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 75 శాతం గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు

భారీ మైలురాయిని చేరుకున్నామన్న కేంద్రమంత్రి

న్యూఢిల్లీ,మార్చి7(: దేశంలోని 75 శాతం గ్రామీణ కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు అందించామని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గురువారం వెల్లడించారు. దీనిని 'భారీ మైలురాయి'గా పేర్కొన్న షెకావత్, లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్న అన్ని రాష్ట్రాలను అభినందించారు. ఈ దిశగా 75శాతం గ్రామాలను చేరుకున్నాం. ఇది మా ప్రయాణంలో ఒక పెద్ద మైలురాయి. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన కుళాయి నీటిని అందించాలనే ప్రధానమంత్రి మోదీ కల సాకారం అయ్యే రోజు దగ్గర్లోనే ఉంది. కల సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న రాష్ట్రాలు, అధికారులకు జల్ జీవన్ మిషన్ తరపున అభినందనలు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757